ప్రజాపక్షం
PRAJAPAKSHAM
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 08 | ఏప్రిల్ | 2024
పేజీలు 6

## పేదల కష్టాలు తీర్చేది కమ్యూనిస్టు పార్టీనే..




2 లో

# దగ్ధమవుతున్న పల్లె ప్రకృతి వనాలు..!

-పట్టించుకోని సంబంధిత అధికారులు
-ప్రజాధనం అగ్గిపాలు




**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, పేరువంచ గ్రామాలలో వరుసగా పల్లె ప్రకృతి వనాలు దగ్ధం కావడంతో ప్రజాధనం అగ్గిపాలైంది. ఆహ్లా దాన్ని, స్వచ్ఛమైన వాతావరణాన్ని గ్రామీణ ప్రజలకు అందించేందుకు పల్లె ప్రకృతి వనాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లక్షలాది రూపాయలతో ఖర్చుతో ఏర్పాటు చేసింది. 2020 21 సంవత్సరంలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు

మిగతా 2లో..

# ఖమ్మం @ 45

## అదరగొడుతున్న ఎండలు




**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఏప్రిల్ మాసం మొదటిలోనే ఎండలు అదరగొడుతున్నాయి. ఖమ్మంలో ఆదివారం 44, 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం ఎనిమిది గంటలకే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. భానుడి భగ భగలకు ఇంట్లో నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదు. ఎండ వేడిమికి తోడు విపరీతమైన ఉక్కపోత ఇబ్బంది పెడుతుంది. వ్యవసాయ పనుల్లో ఉన్న కూలీలు, ఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలుగుతుంది. పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లందు, సత్తుపల్లి, అశ్వాపురం, సారపాక ల్లో ఎండ వేడిమికి ప్రజలు తాళలేకపోతున్నారు. ఉష్ణోగ్రతలకు భూగర్భ జలాలు అడుగంటాయి. ఇప్పటికే నీటి వనరుల్లో మచ్చుకు కూడా నీరు కనిపించడం లేదు. చెరువులు, కుంటలు ఎండిపోగా మధ్యతరహా ప్రాజెక్టులైనా వైరా, లంకాసాగర్ ప్రాజెక్టులలో నీరు అడుగంటింది. పాలేరు జలాశయంలోకి సాగర్ నీరు రావడంతో మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాకు కొంత మేర ఇబ్బంది తొలగింది. జీవనదులు లాంటి వైరా, మున్నేరు లో కూడా నీరు లేక ఎడారులను తలపిస్తున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలోనే పరిస్థితులు ఇలా ఉంటే భవిష్యత్తులో ఏమిటన్న ఆందోళన ప్రజల్లో నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లో పశువులను సాకడం ఇప్పుడు శక్తికి మించిన పనిగా మారింది. బోర్లు ఎండిపోవడం, బావుల్లో నీరు ఇంకిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# తెల్లంకు అధికార ముద్ర

## ఆయన తీరు తెలిసే టికెట్ ఇచ్చిన బిఆర్ఎస్



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఎన్నికలు ముగిసిన నాటి నుండి భద్రాచలం శాసన సభ్యుడు తెల్లం వెంకట్రావు పార్టీ మార్పు పై గుసగుసలు వినిపిస్తూనే ఉన్నాయి. ఫలితాలు వచ్చిన మారు నాటి నుంచే అదిగో ఇదిగో అంటూ ఊహాగానాలు పరుగులు పెట్టాయి. ఎట్టకేలకు ఆ ఊహాగానాలను నిజం చేస్తూ తెల్లం వెంకట్రావు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ కండువ కప్పుకున్న తెల్లం వెంకట్రావు కంటే తెల్లం వెంకట్రావుకు టికెట్ ఇప్పించినా బిఆర్ఎస్ నేతలపైనే ఎక్కువగా విమర్శలు వస్తున్నాయి. తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెంకు చెందిన వైద్యులు. భద్రాచలంలో

మిగతా 2లో..

# బతకనివ్వడంలేదే తల్లి

- పెరుగుతున్న భ్రూణ హత్యలు
- మహిళల పట్ల వీడని వివక్ష
- కాసుల కోసం కక్కుర్తి పడుతున్న ఆసుపత్రులు



సమాజం అధునీకత వైపు పరుగులు పెడుతుంది. నవీన యుగంలో సైన్స్ అద్భుతమైన పురోగతి సాధించింది. పురోగతి సాధించిన సైన్స్‌ను అమానుష కార్యక్రమాలకు, చట్ట విరుద్ధ చర్యలకు మళ్లిస్తున్నారు. కడుపులో ఉన్న శిశువు ఆడో, మగో తెలుసుకుని ఆడపిల్ల అయితే కడుపులోనే చంపేస్తున్నారు. అమాయకులు సమాజం పట్ల అవగాహన లేని వారు భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారనుకుంటే పొరపాటే. మహిళలు సాధించిన అద్భుత విజయాలను బాలుర కంటే బాలికలు సాధిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కళ్లారా చూస్తున్న వారు కూడా ఈ ఘాతుకానికి పాల్పడుతున్నారంటే ఇంత కంటే అమానుషం మరొకటి లేదు.

-ప్రజాపక్షం/ఖమ్మం

మెయిన్‌లో..

# దగ్ధమవుతున్న పల్లె ప్రకృతి వనాలు..!

(మొదటిపేజీ తరువాయి)

మంచి వాతావరణాన్ని ప్రజలకు అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ ప్రకృతి వనాలు అగ్గిపాలు కావడంతో దీనిలో ఉపాధి అధికారులు నిర్లక్ష్యం స్థానిక ప్రజల నిర్లక్ష్యం ఉన్నట్లు గ్రామాల్లో చర్చించుకుంటున్నారు. అదేవిధంగా గ్రామాలలో రోడ్డు ఇరువైపుల వేసిన హరితహారం మొక్కలు కూడా చెత్తకు నిప్పు పెట్టడంతో మొక్కలు కాలి పోతున్నాయి. గతంలో కూడా పోయిన సంవత్సరం హనుమాన్ తండా, కప్పలబంధం పల్లె ప్రకృతి వనాలు కూడా ఇదేవిధంగా పూర్తిగా దగ్ధం కావడంతో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు కేసు పెట్టారు. అదేవిధంగా మళ్ళీ ఇప్పుడు కూడా గుర్తు తెలియని వ్యక్తులు పల్లె ప్రకృతి వనాలలో నిప్పు పెట్టారని పోలీసులకు కార్యదర్శుల ద్వారా కేసు పెట్టారు. చిన్న కోరుకొండిలో బృహత్ పల్లె ప్రకృతి వనాలు నాలు గు ఎకరాలలో 8000 మొక్కలు నాటగా 3000 మొక్కలు మాత్రమే మిగి లాయి. నష్టం విలువ 50 వేలు ఉంటుందని అంచనా. అదే విధంగా పెద్ద కోరుకొండి పల్లె ప్రభుత్వం 1000 మొక్కలు చనిపోయినట్లు ఆస్తి నష్టం రూ. 30000 ఉంటుందని మరియు పేరువంచ పల్లె ప్రగతి వనంలో 3000 మొక్కలు నాటగా వెయ్యి మొక్కలు చనిపోయినట్లు ఆస్తి నష్టం రూ. 30000 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. వీటిపై చర్యలు ఎవరిపై తీసుకుంటారో అర్థం కాని పరిస్థితి. హరిత హారం దగ్ధంపై కాగితాలపై ఫిర్యాదులకే పరిమితం అవుతుందని గ్రామాల్లో చర్చలు జరుగుతున్నవి.చర్యలు కూడా తూతూ మంత్రంగా ఉండటంతో ప్రతి సంవత్సరం ఇదే తంతు కొనసాగుతుంది. ఈ విధంగా హరితహారం లో నర్సరీలలో మొక్కలు పెంచడం రోడ్లు ఇరువైపులా మొక్కలు నాటడం పల్లె ప్రకృతి వనాలలో ఆహారంగా ఉండేందుకు పెంచడం రోడ్లకు ఇరువైపు వేసిన మొక్కలకు గుర్తు తెలియని వ్యక్తులు వేసవిలోను నిప్పు పెట్టడం పల్లె ప్రకృత వనంలో కూడా వేసవిలో ఇదే విధంగా జరుగుతుంది. విద్యుత్ శాఖ వారు విద్యుత్ సరఫరాలో అంత రాయం కలుగుతుందని వారు కూడా ఇష్టం వచ్చినట్లు నరకడం జరుగు తుంది. పెంచడం, నాటటం, నరకడం, చంపడం, నిప్పు పెట్టడం, పర్య వేక్షణ లోపంతో హరితహారంలో ఇదే తంతు గత రెండు సంవత్సరా లుగా కొనసాగుతూ ఉంది. పర్యవేక్షణ లోపంతో ఉపాధి హామీలు ప్రతి సంవత్సరం నష్టం జరుగుతూ వస్తుంది. ఈ విషయమై తదుపరి చర్యల నిమిత్తం కేసు పెట్టడం జరిగిందని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు.

# తెల్లంకు అధికార ముద్ర

(మొదటిపేజీ తరువాయి)

ప్రముఖ వైద్యులుగా పేరొందారు. ఆయన రాజకీయ ప్రవేశం ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో జరిగింది. 2014లో పొంగులేటితో కలిసి వైఎస్ఆర్‌సిపిలో చేరారు. ఆ తర్వాత పొంగులేటి వైసిపిని విడిచి బిఆర్ఎస్‌లో చేరినప్పుడు పొంగులేటితో పాటే తెల్లం వెంకట్రావు సైతం బిఆర్ఎస్ లో చేరారు. గతేడాది జూన్ రెండున పొంగులేటి శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్‌కు రాజీనామాకు చేసి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంలో పొంగులేటితో పాటు తెల్లం వెంకట్రావు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాడు. భద్రాచలం శాసన సభ్యునిగా 2018 ఎన్నికల్లో పొదెం వీరయ్య విజయం సాధించారు. కాంగ్రెస్ శాసన సభ్యుల్లో మూడొంతుల మంది పార్టీ మారినప్పటికి పొదెం వీరయ్య పార్టీ మారకుండా కాంగ్రెస్‌లోనే కొనసాగారు. 2023 శాసనసభ ఎన్నికల్లోను తిరిగి వీరయ్యకే టికెట్ లభిస్తుందన్న ప్రచార నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరిన తెల్లం వెంకట్రావు కాంగ్రెస్‌లో ఉంటే తనకు ఎంఎల్ఎగా పోటీ చేసే అవకాశం రాదని భావించిన తెల్లం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెల్లం రాజకీయ చరిత్ర, ఆయన వ్యవహార శైలి తెలిసిన బిఆర్ఎస్ అనేక ఏళ్ల నుంచి బిఆర్ఎస్‌లో పనిచేస్తున్న వారిని కాదని తెల్లం వెంకట్రావుకు టికెట్ ఇవ్వడమే పొరపాటు. ఆయన మొదటి నుంచి పొంగులేటి అనుచరునిగా ఉన్నారని తెలిసినా అవకాశం కల్పించారు. బిఆర్ఎస్‌లో ఉన్న వర్గాల కారణంగా తెల్లం వెంకట్రావును కొంత మంది అనూహ్యంగా బిఆర్ఎస్‌లో చేర్చి టికెట్ ఇప్పించారు. అందరు ఊహించినట్లుగానే ఆయన బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. ఇందులో బిఆర్ఎస్‌కు షాక్ కానీ కాంగ్రెస్‌కు కలిసొచ్చేది కానీ ఏమి లేదు. ఒక ఎంఎల్ఎను బిఆర్ఎస్ కోల్పోతే అదనపు బలం కాంగ్రెస్‌కు చేకూరింది అంతే.

# పేదల కష్టాలు తీర్చేది కమ్యూనిస్టు పార్టీనే..



**ప్రజాపక్షం/సుజాతనగర్:** కమ్యూనిస్టు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా కాపాడుకుంటామని, కమ్యూనిస్టు పార్టీ శాశ్వతంగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం సుజాతనగర్ మండలంలోని కోమటిపల్లి, సీతంపేట బంజర, జండాలసెంటర్ నుండి సిపిఐ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన వారికి ఎర్ర కండవాలు కప్పి పార్టీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానించారు. ముందుగా సాంబశివరావు రాకతో గ్రామాలలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ పాలనలో ప్రజలకు మాయమాటలు చెప్పడం తప్ప పని చేసింది ఏమీ లేద న్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీ కనుమరుగవడం ఖాయం అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి పార్టీలను ఓడించాలన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు ఏ ప్రభుత్వం చేసిన సహించేది లేదని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు ప్రజలకు అందే విధంగా చూడాలని, రాష్ట్రంలో కొత్తగూడెం నియోజకవర్గం ప్రత్యేకం నియోజకవర్గ అభివృద్ధికి శతవిధాల కృషి చేస్తున్న ప్రజలందరి సహకారం వారి ఆశీస్సులు ఎప్పుడూ నాకు కావాలి అన్నారు. సిపిఐ లో చేరిన వారిలో సీతంపేట సర్పంచ్ లావుడియా మంగమ్మ, గోపి, ప్రసాద్, చౌహాన్, రాజీవ్, హీరలాల్, లక్ష్మ, మంగ్యా, ఉపేందర్, జెండాల సెంటర్ నుండి బొడ్డు కేశవరావు, నవీన్, గడ్డం రాములు, మల్లాచారి, నరసింహ చారి, దండు సురేష్, గడ్డం రాములు, కోమటపల్లి నుండి ఎంపీటీసీ, మూడు గణేష్, రామ చంద్ర గణేష్, రామచంద్ర, ప్రశాంత్, రాంబాబు, రమేష్, రాజా, భూక్య రాజేష్, హరి, మోహన్, నాగేష్, నరేష్, శంకర్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస్, నలిగంటి శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి భూక్యాదస్రు, సంయుక్త కార్యదర్శి కుమారి హనుమంతరావు, కొత్తగూడెం వార్డు కౌన్సిలర్లు జమలయ్య, భూక్య శ్రీనివాస్, ఎంపిటీసీ భూక్య పద్మావతి, జక్కుల రాములు, భాగం శేషభూషణం, తాళ్ల వెంకటేశ్వర్లు, ముక్కెర మురళి, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు, సిపిఐ పార్టీ సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు నామ ఇఫ్తార్ విందు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు బిఆర్ఎస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఆదివారం ఖమ్మం ఖిల్లాలోని మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో నామ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుకు సహకరించాలని ముస్లిం మైనార్టీ నాయకులను కలిసి కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఖమర్, షౌకత్ అలీ, ఎండి కుమార్, శీలంశెట్టి వీరభద్రం, ఎస్‌కె మగ్బూల్, తాళ్లూరి జీవన్, తాళ్లూరి హరీష్, సరిపూడి సతీష్, గోపి, రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## నున్నా రాజయ్య చిత్రపటానికి నివాళి



**ప్రజాపక్షం/కారేపల్లి:** నున్నా రాజయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రం, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, నవీన్‌రెడ్డి, న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సింగరేణి రిటైర్డ ఉద్యోగి(సింగరేణి ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్) సిఐటియు నాయకులు, ప్రస్తుత ఖానాపురం నివాసి నున్నా రాజయ్య అనారోగ్యంతో గత నెల28వ తారీఖున మృతి చెందారు. ఆదివారం దోరేపల్లి ఫంక్షన్ హాల్ నందు జరుగుతున్న రాజయ్యదశదిన కర్మలకు హాజరైన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజయ్య సింగరేణి ఉద్యోగిగా కొనసాగుతూనే సిఐటియు సభ్యుడిగా కోల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికుల పక్షాన సింగరేణి యాజమాన్యాలపై సిఐటియు యూనియన్ నిర్వహించిన రాజీలేని పోరాట కార్యక్రమాల్లో రాజయ్య చురుగ్గా పాల్గొనేవాడని, సింగరేణి యాజమాన్యం కార్మిక వర్గ వ్యతిరేకంగా విధానాలను వ్యతిరేకిస్తూ చురుకైన పాత్ర పోషించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, పార్టీ జిల్లా కమిటీసభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, నవీన్‌రెడ్డి, నాయకులు దమ్మాలపాటి సుధాకర్, కాటేపల్లి నవీన్, పాటి రమేష్, వడ్డే వెంకటేశ్వర్లు, దమ్మాలపాటి ప్రసాద్, కవిత, కృష్ణ, న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# బెండాలపాడు అడవిలో జంతువుల వేట

### అదుపులో ఆరుగురు వేటగాళ్లు..ఓ తుపాకీ



**ప్రజాపక్షం/ తల్లాడ/ చంద్రుగొండ :** చంద్రుగొండ మండల పరిధిలోని బెండాలపాడు అడవి ప్రాంతంలో జంతువులను వేటాడేందుకు వచ్చిన ఆరుగురు వ్యక్తులను, ఒక విదేశీ తుపాకీని అటవీ శాఖాధికారులు ఆదివారం తెల్లవారు జామున అదుపులోకి తీసుకున్నారు. స్థానికులు, అటవీ శాఖాధికారులు తెలిపిన వివరాల ప్రకారం ... హైదరాబాద్ నగరానికి చెందిన సుగ్రీవ్, నారాయణరావు, వెంకట శ్రీకాంత్, విజయ నాగరాజు, చంద్రుగొండ మండలంకు చెందిన బొర్రా సురేష్, మిథున్ లు కలిసి వాహనంలో చంద్రుగొండ మండలం బెండాలపాడు అటవీ ప్రాంతంలోని కనిగిరి గుట్టల్లో శనివారం అర్ధరాత్రి నుంచి తుపాకీతో జంతువులను వేటాడుతున్నారు. సమాచారం అందుకున్న అటవీ శాఖాధికారులు ఆదివారం తెల్లవారు జామున దాడి చేసి వేటగాళ్లను అదుపులోకి తీసుకున్నారు. వీరిని ఖమ్మంజిల్లా తల్లాడ రేంజ్ కార్యాలయంకు తరలించారు. వీరిపై పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. ఈ దాడిలో అటవీ శాఖాధికారులు వెంకట రామారావు ను వివరణ కోరగా పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇదిలా ఉండగా చంద్రుగొండ మండలంకు చెందిన అధికార పార్టీ నేత ముత్తుకూరు ఎంపిటిసి భర్త బొర్రా సురేష్ ఉండడం గమనార్హం. జంతువుల వేటపై ఉదయం నుండి అటవీ శాఖాధికారులు పూర్తి వివరాలను వెల్లడించక పోవడం పలు అనుమానాలకు తావిస్తుంది.

## ఏలూరి శ్రీనివాసరావు దంపతులకు సన్మానం



**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** మండలంలోని పెద్దతండా పంచాయతీ పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీలోని దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ సంఘం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావుపద్మజరాణి దంపతులకు ఆదివారం సన్మానం చేశారు. ఆలయ కమిటీ కన్వీనర్ కోన రాంబాబు ఆధ్వర్యంలో దంపతులను శాలువలతో సత్కరించి,పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలవరపు వీరాంజనేయులు, మురళి, శ్రీను, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, వెంకటనరసమ్మ, రాధ, కవిత, జ్ఞానదేవి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకులు మునిగె అచ్చయ్య మృతి



### నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు మునిగె అచ్చయ్య (75) శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ జిల్లా నాయకులు యర్రాబాబు తో కలిసి అచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతు అచ్చయ్య పేద ప్రజలు , గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం పనిచేశారని అన్నారు. భారత కమ్యూనిస్టుపార్టీ చీలిన తర్వాత అమ్మపాలెం గ్రామంలో జరిగిన ఖమ్మం తాలూకా మహాసభలో యువకుడిగా పాల్గొని కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు ఎంతో కృషిచేశాడని కొనియాడారు. అచ్చయ్య మృతి కుటుంబానికి పార్టీకి తీరని లోటని అన్నారు. అచ్చయ్య కుమారుడు మునిగె కోటేశ్వరరావు కూడా తండ్రి వారసత్వంగా సిపిఐ లోనే కొనసాగుతు ప్రస్తుతం అమ్మపాలెం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేస్తున్నట్లు తెలిపారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ వెంపటి పరుశురాములు , మాజీ ఎంపిటిసి గునగంటి వెంకట లక్ష్మీ నారాయణ , సిపిఎం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ , దారగాని రాములు , ఖాదర్‌బాబు , సిపిఐ మండల కార్యదర్శి వేముల కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కుమారునికి కస్టమ్స్ అధికారుల నోటీసు

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనయుడు హర్షారెడ్డి కి కస్టమ్స్ అధికారులు గడియారాల కొనుగోలు కేసులో నోటీసులు జారీ చేశారు. హర్షారెడ్డి మోబీన్ అనే వ్యక్తి వద్ద ఒక్కో గడియారం రూ.1.75 కోట్ల చొప్పున రెండు గడియారాలను కొనుగోలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. భారతదేశంలో లేని రెండు కంపెనీలకు చెందిన రెండు గడియారాలను మోబీన్ నుండి నవీన్ అనే మధ్యవర్తి ద్వారా కొనుగోలు చేసి హవాలా రూపంలో డబ్బులు చెల్లించాడని కస్టమ్స్ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ నెల నాలుగున హాజరు కావాలని కస్టమ్స్ అధికారులు నోటీసులు ఇవ్వగా జ్వరంతో బాధపడుతున్నానని హర్షారెడ్డి సమాధానం ఇవ్వడంతో ఏప్రిల్ 27న హాజరు కావాలని మరో మారు నోటీసు జారీ చేశారు. కస్టమ్స్ అధికారులు దీనికి సంబంధించి ఫిబ్రవరి ఐదున కేసు నమోదు చేశారు. ఇప్పటికే నవీన్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.

# వడదెబ్బకు వ్యక్తి మృతి

### -నివాళులర్పించిన సిపిఐ నేతలు



**ప్రజాపక్షం/ ఖమ్మం :** వడదెబ్బకు వ్యక్తి మృతిచెందిన ఘటన ఖమ్మం రూరల్ మండలం ముత్యాలగూడెంలో చోటు చేసుకుంది. చిన్నబాబు (58) అనే వ్యక్తి మేకలు కాసేందుకు వెళ్లి వడదెబ్బకు గురై మృతిచెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్, చిన్నబాబు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ వడదెబ్బతో మృతి చెందిన చిన్నబాబు కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. నివాళులర్పించిన వారిలో మేదరమెట్ల వెంకటరామనర్సయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మోడీని ఓడిద్దాం.. దేశాన్ని రక్షిద్దాం



### ఆప్ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అప్రకటిత ఎమర్జెన్సీ నడుపుతున్న మోడీని ఓడించి దేశాన్ని రక్షించాలని వివిధ పార్టీల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ కమిటీ పిలుపు మేరకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా ఆదివారం కలెక్టరేట్ కార్యాలయం వద్ద గల ధర్నాచౌక్‌లో సామూహిక సత్యగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ దీక్షలో వివిధ పార్టీల నేతలు పాల్గొని మోడీ నిరంకుశ పాలనపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నేతలు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల ప్రకటన రాగానే కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం బిజెపి కుట్ర పూరిత రాజకీయాలకు నిదర్శనమన్నారు. లిక్కర్ కుంభకోణం పేరుతో వెనక్కి తీసుకున్న పాలసీపై రాజకీయ కుట్రలు చేసి కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్టు చేశారన్నారు. కేజ్రీవాల్ ప్రతిష్టను దెబ్బతీయడానికి అక్రమ కేసులు పెట్టారన్నారు. స్వతంత్ర ప్రతిపత్తి గల రాజ్యాంగ సంస్థలను అవసరాలకు వినియోగించుకుంటున్నారన్నారు. ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం చూస్తే దేశానికి ప్రమాదకరమైన సంకేతాలు కనపడుతున్నాయన్నారు. ప్రజల పోరాటం ద్వారా నియంతల నుండి రాజ్యాంగ సంస్థలు చట్టాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించి మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలన్నారు. కేజ్రీవాల్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు, తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్‌రావు, ఆప్ తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు, ఆప్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వర్ణ సుబ్బారావు, పుల్లయ్య, ఉపాధ్యక్షులు పసుమర్తి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి రాంబాబు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ చరపా పాపారావు దొర, నాగేంద్రబాబు, సంగమేశ్వర ప్రసాద్, వివిధ పార్టీల నాయకులు మేకల శ్రీనివాసరావు, యర్రా శ్రీకాంత్, సర్దార్, మందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఫలితమే వేతనాలు



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు, పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలలో పనిచేస్తున్న వర్కర్‌కు ఏఐటీయూ సీ పోరాట ఫలితంగానే వేతనాలు విడుదలైనట్లు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ లు తెలిపారు. ఈ సందర్భంగా కల్లూరులో వర్కర్లతో మాట్లాడుతూ గత ఆరు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో వర్కర్లు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన గుర్తు చేశారు. జీతాలు విషయమై ప్రభుత్వంతో మాట్లాడి జీతాలు జమ చేయడంలో ప్రత్యేకంగా పోరాటం చేసిన ఏఐటీయూసీ రాష్ట్ర జిల్లా నాయకులకు కార్మికులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా ప్రతి నెల 5వ తారీఖున తెలంగాణ వైద్య విధాన పరిషత్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, వర్కర్లకు జీతాలు విడుదల చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం నరసింహ, ఎండి యూసఫ్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కౌన్సిల్ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ, జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు లతోపాటు కార్మికులు వంశి, కృష్ణ, సురేంద్ర, ప్రమోద్, మేరీ, రమాదేవి, నాగమణి , సత్యవతి, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు



### -మయూరి ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్‌వో
### -ఆపరేషన్ థియేటర్ సీజ్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నిబంధనలు పాటించకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ బి. మాలతి తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఓ ప్రైవేటు ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్‌ను డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతి సీజ్ చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలోని మయూరి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ మాలతి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో సైదులు, సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అల్లోపతి చట్ట నిబంధనలు పాటించకుండా ఆపరేషన్ థియేటర్‌లో ఉపయోగించిన వాయిల్స్, లోడెడ్ సిరంజీలు ఉంచడం, అన్ని స్పెషాలిటీలకు ఒకే ఆపరేషన్ థియేటర్ ఉండటాన్ని గుర్తించారు. ఆసుపత్రిలో వెయిటింగ్ రూము లేకపోవడం, స్త్రీ, పురుషులకు విడిగా మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం, స్టెరిలైజేషన్ బయట ఉండటం, వ్యాధులు సోకకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం తనిఖీల్లో గుర్తించారు. అవుట్ పేషంట్ నమోదు సరిగ్గా రాయకపోవడం, ఎంటిపి పర్మిషన్ లేకపోయిన ఆసుపత్రిలో అబార్షన్లు జరుగుతుండడం, ఈఎస్ఐ పర్మిషన్ సర్టిఫికెట్, స్పెషాలిటీ సర్వీసుల బోర్డు డిస్‌ప్లే ఉంచకపోవడం లాంటివి వైద్యాధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రి నిర్వహిస్తున్నట్లు గుర్తించి ఆపరేషన్ థియేటర్‌ను సీజ్ చేశారు. పై విషయాలకు సంబంధించి వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ అల్లోపతి చట్టం నిబంధనలు పాటించకుండా ఆసుపత్రిని నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సాంబశివరెడ్డి, ఉపేందర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండపానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** రాంక్యాతండా గ్రామంలోని రామాలయంలో కళ్యాణ మండప నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన చేశారు. గ్రామానికి చెందిన గుగులోత్ గ్యాంగా నాయక్ జ్ఞాపకార్థం వారి కుమారులు గుగులోత్ మూర్తి, కృష్ణమోహన్, శ్రీనివాస్ రామాలయంలో కళ్యా ణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.

# కల్లుకు పెరిగిన గిరాకీ



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో తాటికల్లుకు గిరాకీ పెరిగింది. అధిక వేడిమి, మండే ఎండలతో తట్టుకునేందుకు ప్రజలు ఉదయం 10 గంటల లోపు రాకపోకలు కొనసాగిస్తున్న ప్రయాణికులు రోడ్డు వెంబడి కల్లు దుకాణాల వద్ద వరుస క్రమంలో ఉండి సేవిస్తున్నారు. అధికంగా నీరు ఉండటం, కిడ్నీలను శుభ్రపరచడం ఎండదెబ్బ నుండి కాపాడటం దాహార్తిని తీర్చటం లాంటి లక్షణాలు ఈ కల్లులో ఉండటంతో సమీపంలోని పెద్ద కోరుకొండి, చిన్న కోరుకొండి, చెన్నూరు, తాళ్లూరు వెంకటాపురం, కొర్లగూడెం, రఘునాథగూడెం , పుల్లయ్య బంజర, చంద్రుపట్ల తదితర గ్రామాలకు ఇతర గ్రామాల ప్రజలు తరలి కల్లును తాగుతున్నారు. రోజు వారీగా లిమిట్ గా సేవిస్తే ఫరవాలేదు కానీ అధికంగా సేవిస్తే ఇబ్బందులు ఎదుర్కొంటారని వైద్యులు సూచిస్తున్నారు.

## పేదలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి



ప్రజాపక్షం/కరకగూడెం: సమాజంలోని పేదలకు సేవ చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ సభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందు పాషా పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం మండల కేంద్రంలోని తన నివాసంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 50 కుటుంబాలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని సేమియాలు, పాలు ఇతరత్రా పదార్థాలతో కూడిన రంజాన్ తోపాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాహ్ కృపకు పాత్రులవుతారని అన్నారు. అంతే కాకుండా పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ తోపాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుల, పలు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భక్తరామదాసు సర్వీస్ సేవలు మరింత విస్తృతం



ప్రజాపక్షం/నేలకొండపల్లి : భక్తరామదాసు సర్వీస్ సోసైటీ సేవలు మారుమూల గ్రామాలలో సైతం విస్తృతం పరుస్తామని నూతన సోసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆదివారం సోసైటీ నూతన కమిటి ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా పొన్నగాని శ్రీనివాస్‌రావు, ప్రధానకార్యదర్శి గా తెల్లగొర్ల చిన్నలింగస్వామి, ఉపాధ్యక్షుడు జీ. వెంకటరమణగుప్తా, జీ.వెంకన్న, కొత్తా రమేష్, సహాయ కార్యదర్శి లు కె.వీ.చారీ, లక్ష్మణ్‌రావు, వాసం లక్ష్మయ్య, కోశాధికారిగా దండా రవీంద్రబాబు, ఉప కోశాధికారి గా తిరపయ్య మరో 10 మంది గౌరవసలహాదారులు, మరో 15 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రమాణాస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడారు...సోసైటీ ని మరింత బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేలా నరసింహారెడ్డి, పాలడుగు పూర్ణచందర్‌ప్రసాద్, వి.భాస్కర్‌రావు, యలమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో వరిగడ్డి వామి దగ్ధం



ప్రజాపక్షం/కొణిజర్ల : విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో వరిగడ్డివాము దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని పల్లిపాడు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం పల్లిపాడు గ్రామానికి చెందిన బయ్యారపు నరసింహారావు గడ్డివాము విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 4 ఎకరాల వరిగడ్డి సుమారు 300 కట్టలు దగ్ధమైంది, ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను చల్లార్చినారు. సుమారు రూ 50 వేలు నష్టం జరిగినట్లు తెలిపారు. పశువుల మేతకు ఇబ్బంది ఏర్పడుతుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఖమ్మం బరిలో వకీల్ సాబ్



ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఖమ్మం పార్లమెంట్ స్థానానికి స్వంతంత్ర అభ్యర్థి గా పోటీ చేయనున్న ఖమ్మం న్యాయవాది కటుకోజ్వల నాగేశ్వరరావు ఆదివారం ప్రచారం నిర్వహించారు. బైక్ పై విన్నూత తరహాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు....ఉచిత విద్య, వైద్యం, బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, కొత్తగూడెం లో ఎయిర్‌పోర్టు నిర్మాణం, రైతులకు గిట్టుబాటు ధర ను కల్పిస్తామని ప్రచారం చేశారు. తమను ఆశీర్వదించాలని కోరారు. పాలకులు ఇచ్చిన హామీలను విస్మరించారని అన్నారు. తాను అన్ని అమలు చేస్తానని పేర్కొన్నారు. మండలం లోని వివిధ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ తెల్లం వెంకట్రావు



ప్రజాపక్షం/భద్రాచలం : అంతా అనుకున్నట్లుగానే భద్రాచలం బిఆర్ఎస్ ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. సిఎం రేవంత్ రెడ్డి సమక్ష్యంలో ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టిన తొలినాళ్ల నుండి వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఖాయమని వస్తున్న వార్తలు నిజమయ్యాయి. అయితే కొంత కాలం పాటు ఆ వార్తలను కొందరి వద్ద స్వయంగా ఎంఎల్‌ఏనే ఖండిస్తూ వచ్చారు. మరి కొందరి వద్ద భద్రాచలం అభివృద్ధికి పాటుపడేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అయితే రెండు నాల్కల దోరణి ప్రదర్శించిన ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరుతారా లేదా అనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ మధ్య కాలంలో వ్యవసాయ, మార్కెటింగ్ మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో మహబూబాబాద్ పార్లమెంట్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వెంకట్రావు ప్రత్యక్షమయ్యారు. దీంతో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఖాయమనే సంకేతాలు నియోజవర్గ ప్రజానికానికి ఇచ్చేశారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరైన తుక్కుగూడా శంఖారావం సభలో సైతం కనిపించడంతో కాంగ్రెస్‌లో చేరిపోతున్నట్లు తేలిపోయింది. ఎట్టకేలకు ఆయన రాజకీయ గురువు పొంగులేటి ద్వారానే పార్టీ కుండువా కప్పుకుని గురుభక్తి చాటుకున్నారు. ఆయనతో పాటు పలువురు బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

**పదికి పది క్లోజ్ ...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది అసెంబ్లీ స్థానాలు గెలుచుకుని తీరుతామని, బిఆర్‌ఎస్‌కు చెందిన ఏ ఒక్క ఎంఎల్‌ఏ కూడా అసెంబ్లీ గేటు తాకడని ఎన్నికల సమయంలో పొంగులేటి శపథం చేశారు. ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9స్థానాలను కైవసం చేసుకోగా, కేవలం భద్రాచలంలో బిఆర్‌ఎస్ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు విజయం సాధించారు. కాగా ఆదివారం బిఆర్‌ఎస్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడంతో పొంగులేటి శపథం నిజమైంది. దీంతో పదికి పది స్థానాలు క్లోజ్ అయి పోయాయి. ఇదిలా ఉండగా అనూహ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో వెంకట్రావు గెలిచిన నాటి నుండి బిఆర్‌ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటూవచ్చారు. సమావేశాలకు గైర్హాజరవుతూ కాంగ్రెస్ మీటింగ్గుల్లో ప్రత్యక్షమయ్యేవారు. మరో ప్రక్క గత కొద్ది రోజుల క్రితం ఎంఎల్‌ఏ క్యాంపు కార్యాలయానికి ఆయనతో పాటు మాజీ సిఎం కేసిఆర్, మాజీ మంత్రి కేటిఆర్ తదితరులతో ఉన్న గులాబీ రంగు ఫ్లెక్సీలను తొలగించేశారు.

## ఎంఎల్‌ఏ పదవికి తెల్లం రాజీనామా చేయాలి



- నమ్మి ఓటేసిన ప్రజలను మోసం చేశాడు
- ఎంఎల్‌ఏ వైఖరిపై న్యాయపోరాటం చేస్తాం
- విలేకరులతో ఎంఎల్‌సి తాతా మధు

ప్రజాపక్షం/భద్రాచలం : నమ్మి ఓటేసిన నియోజకవర్గ ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన భద్రాచలం ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు నీతి నిజాయితే ఉంటే శాసనసభ్యుని పదవికి రాజీనామా చేయాలని ఎంఎల్‌సి తాతా మధు అన్నారు. ఆదివారం స్థానిక రెడ్డి సత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ నుండి బిఆర్‌ఎస్ పార్టీలో చేరిన వెంకట్రావుకు కేసిఆర్ నమ్మకంతో టిక్కెట్ ఇచ్చారని, తీరా కష్టపడి గెలిపించిన తర్వాత తన స్వార్థం కోసం కేవలం 115 రోజుల్లోనే పార్టీ మారడం నీతి మాలిన చర్య అన్నారు. ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను వేడుకుంటే దివంగత ఎంఎల్‌ఏలు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలా మంచి పరిపాలన అందిస్తాడని ప్రజలు నమ్మి మోసపోయారని చెప్పారు. ఆయన గెలుపు కోసం తాను సైతం నాయకులను, కార్యకర్తలను ఏకం చేసి ప్రజల వద్దకు వెళ్లి గెలిపించేందుకు కృషి చేశానని, ప్రజలు తనను క్షమించాలని అన్నారు. వెంకట్రావుతో పాటు పార్టీ మారిన వారికి బిఆర్‌ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. తుక్కుగూడా సభ సాక్షిగా రాహుల్ గాంధీ పార్టీ మారిన వారిని నిషేదించేందుకు అధికారంలోనికి రాగానే చట్టం చేస్తాం చెప్పారని, ఆ మాటలు చెప్పి 24గం. కూడా గడవక ముందే వేరే పార్టీకి చెందిన వారిని ముఖ్యమంత్రి సమక్ష్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పడం కాంగ్రెస్ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. అగ్రనేతే సభ సాక్షిగా చెప్పి మాటతప్పితే... ఇంక ప్రజలను ఏ మేరకు పరిపాలిస్తారని యద్దేవా చేశారు. ఎంఎల్‌ఏల ఫిరాయింపుల చట్టం హైకోర్టు తీర్పును అనుసరించి సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. వారం రోజుల్లో నియోజకవర్గ బిఆర్‌ఎస్ కో ఆర్డినేషన్ కమిటీలు, మండల కమిటీలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ బిఆర్‌ఎస్ అభ్యర్తి మాలోత్ కవిత గెలుపుకు అంతా కలిసికట్టుగా పనిచేస్తారన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకట్రావు నీతి మాలిన చర్యలను ఎండగడతామని, ఓటు కోసం వస్తే ప్రజలు ఛీ కొట్టి వెనక్కు పంపాలని చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ, తాండ్ర రమణారావు, ఆకోజ్ సునీల్ కుమార్, కోలా రాజు, ప్రభోద్ కుమార్, విశ్వనాథ్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బాండ్లు తిరస్కరించి, రద్దు కోసం పోరాడిన పార్టీ సిపిఎం



ప్రజాపక్షం/వైరా: కార్పొరేట్ సంస్థలు కొనుగోలు చేసి రాజకీయ పార్టీలకు చందాలుగా అందించే ఎన్నికల బాండ్లు తిరస్కరించి వాటి రద్దు కోసం పోరాడిన ఏకైక పార్టీ సిపిఎం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, అమరజీవి కొణిదెన సీతారామయ్య 47వ వర్ధంతి సిపిఎం గ్రామ శాఖ, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం వైరా మండల కార్యదర్శి వర్గ సభ్యులు కిలారు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో బొంతు రాంబాబు మాట్లాడుతూ సమాన అవకాశాలు ఉన్ననూతన సమాసం కోసం కొణిదెన సీతారామయ్య కృషి చేశారని, ఆంధ్రా మహాసభ, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో దున్నే వాడికే భూమి, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం జరిగిన నైజాం వ్యతిరేక సాయుధ రైతాంగ పోరాటంలో దళ నాయకుడిగా పనిచేసిన యోధుడు అని గుర్తు చేశారు. ప్రపంచ వాణిజ్య వేత్తలు నేడు సాగు భూములు కంబలించే ప్రయత్నాలు తీవ్రతరం చేశారని అన్నారు. రైతాంగం రక్షణ పోరాటం అవసరం అన్నారు. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్య వ్యవస్థకు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మతోన్మాద, కార్పొరేట్ శక్తులను అధికారంలోకి రాకుండా అడ్డుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, గ్రామనాయకులు నల్లమోతు వెంకటనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు, చంద్ర ప్రసాద్, కొణిదెన ధర్మారావు, సీతారామయ్య, కుమారుడు రవి, భవిత, చేత్, వెంపటి సత్యం, కంచర్ల శ్రీనివాసరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పోడు పోరుకు సిపిఐ సిద్ధం




-పోడుదారులపై ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యం
-పోడు భూముల జోలికొస్తే సహించేది లేదు
-బికేఎంయు జిల్లా అధ్యక్షులు రేసు ఎల్లయ్య



ప్రజాపక్షం/ఆళ్లపల్లి: గిరిజనుల పోడు భూముల జోలికొస్తే సహించేది లేదని వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా అధ్యక్షులు, వైస్ ఎంపిపి రేసు ఎల్లయ్య అన్నారు. ఆదివారం పోడు భూములలో మరలా కందకాలు ఆళ్లపల్లి మండలంలో సర్వే నిర్వహించిన పోడు భూముల్లో సైత్రం ట్రంచులు అయోమయంగా గిరిజనులు ఉన్నారని, ఒక వైపు ఎన్నికల కోడ్ మరో వైపు అటవీ శాఖ ట్రంచుల వలన ఆదివాసుల భూములు, ఇల్లు ధ్వంజం ప్రభుత్వ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్న అటవీ శాఖ, గిరిజనులు పోడు భూములు జోలికొస్తే ఊరుకునేది లేదన్నారు. అటవీ శాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించి అమాయక గిరిజనుల పోడు భూములలో కందకాలు తీయడం విడ్డూరం అన్నారు. ప్రభుత్వ ఆదేశాలు లేకున్నా అటవీ శాఖ అధికారులు సర్వే చేసిన పోడు భూములలో కందకాలు తీయడం ఏంటని ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అడవి శాఖ అధికారులు పోడు భూములలో కందకాలు ఆపాలని సూచించారు. అటవీ శాఖ అధికారులు కాంట్రాక్టర్ల అవతార మెత్తి చదును చేసిన భూములలో మొక్కలు నాటి మేమే చదును చేశామని, వేల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అటవీశాఖ అధికారులు ఎందుకు కందకాలు తీస్తున్నారని మండిపడ్డారు. గిరిజనుల పోడు భూములలో కందకాలు ఆపకుంటే సిపిఐ పార్టీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## సారూ..మా మండలానికి మరుగుదొడ్లు నిర్మించండి






ప్రజాపక్షం/కరకగూడెం: మండల కేంద్రంలో నానాటికి జనాభా పెరుగుతుంది. పరిశుభ్రత అనేది మానవుడి ఆత్మగౌరవంతో ముడిపడిన అంశం. పరిశుభ్రత ప్రతి వ్యక్తి స్వతహాగా అనుసరించాల్సిన అలవాటు. ఎండాకాలం కావడంతో అంటు వ్యాధులు బారిన పడకుండా బారినపడకుండా ఉండాలన్న వ్యక్తిగత శుభ్రత మరుగుదొడ్ల వాడకం తప్పనిసరి. ప్రభుత్వాలు సులభం సురక్షితం ఆత్మగౌరవ వంటి నినాదాలతో దేశ ప్రజలంతా మరుగుదొడ్లు వాడాలని సూచనలు చేస్తూ ఆ రకంగా చర్యలు కూడా తీసుకుంటున్నారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామాల వారు ఎలాంటి వస్తువులు కొనడానికి అయినా బ్యాంకు అవసరాల కైనా, ఎమ్మార్వో, ఎండిఓ కార్యాలయాలకు అన్నా పోలీస్ స్టేషన్ కైనా నిత్యం కరకగూడెం రావాల్సి ఉంటుంది. ఇలా నిత్య అవసరాలకు వచ్చే మహిళలు కోసం మండల కేంద్రంలో ఒక్క టాయిలెట్ కూడా లేకపోవడం శోచనీయం. మహిళల ఆత్మ గౌరవం కోసం స్వచ్ఛభారత్ కింద దేశంలో అన్ని చోట్ల టాయిలెట్ల సౌకర్యం కల్పిస్తున్నా మండల కేంద్రంలో ఇప్పటివరకు ఒక టాయిలెట్ కూడా నిర్వహించకపోవడం పట్ల మండల ప్రజలు నుంచి తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నిసార్లు పత్రికల్లో కథనాలు వేస్తున్నా ఆది పేపర్లకు అంకితం అవుతుంది. ఇప్పటికైనా ప్రజాపక్షం కథనంతో సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని టాయిలెట్ సౌకర్యం కల్పించగలరని ప్రజలు కోరుతున్నారు.

## గంజాయి మత్తులో ప్రైవేట్ ఆసుపత్రిపై దాడి




-ఆసుపత్రిలోని ఫర్నీచర్ ధ్వంసం
-సిబ్బందిపై దుర్భాషలాడుతూ ఘర్షణకు దిగిన యువకులు
- చుట్టూపక్కల వారు రావడంతో పరారు



ప్రజాపక్షం/బోనకల్: గంజాయి మత్తులో ఓ ప్రవేట్ ఆసుపత్రిపై యాజమాన్యం, సిబ్బందిపై దాడి చేసి ఆరుగురు యువకులు పరారైన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ప్రశాంత్ అనే యువకుడిని తలకు స్వల్ప గాయమై మండల కేంద్రంలోని మేఘ శ్రీ హాస్పటల్‌కు ప్రథమ చికిత్సకు తీసుకువచ్చారు. మేఘ శ్రీ హాస్పటల్ జనరల్ వైద్యులు పరిశీలించి గాయమైన చోట కుట్లు వేయాల్సి ఉంటుందని, అనంతరం సిటి స్కాన్ చేపించాలని వైద్యులు సూచించారు. అప్పటికే మత్తులో ఉన్న యువకులు పౌరుష పదజాలంతో కట్టు మాత్రమే కట్టాలని కోరారు. సిబ్బంది అంగీకరించి గాయాన్ని శుభ్రపరిచి కట్టు కట్టడానికి ప్రయత్నిస్తుంటే ఒక్కసారిగా సిబ్బంది తోసి సరిగ్గా కట్టుకట్టడం లేదని, దుర్భాషలాడారు. దీంతో వైద్యులు, సిబ్బంది వైద్యం చేయబోమని మీకు నచ్చిన ఆసుపత్రి వెళ్లాలని సూచించారు. దీంతో కోప్రోదిక్తులై గంజాయి మత్తులో ఉన్న యువకులు ఆసుపత్రిలోని వస్తువులను ధ్వంసం చేశారు. స్టాఫ్‌నర్సులు, సిబ్బంది ఫోన్ ద్వారా వీడియో, ఫోటోస్‌ని తీయడానికి ప్రయత్నిస్తుంటే ఫోన్ లాక్కొని దాడి చేసి, దుర్భాషలాడి, ఎప్పటికైనా మిమ్మల్లి చంపుతామని పారిపోవడానికి ప్రయత్నించారు. మరొక ఫోన్ ద్వారా పోటోలను తీస్తుంటే సిబ్బందిపై దాడిచేస్తు చేతిని మెలవేసి రోడ్డుపై లాక్కెళ్లి ఫోన్‌ను లాక్కొవడానికి ప్రయత్నించారు. ఇంతలో చుట్టుపక్కల నుండి వస్తున్న జనాన్ని చూసి ద్విచక్రవాహనాలపై పారిపోయారు. గతంలో మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో గంజాయి మత్తులో రాజకీయ నాయకులపై, పాత్రికేయులపై వాగ్వాదానికి దిగిన సంఘటన మరువకముందే మరొక సంఘటన జరగడం బాధకరమని, యువత గంజాయి మత్తులో సహనాన్ని కోల్పోయి దాడులకు దిగడం అమానుషమని, ఇప్పటికైనా జిల్లా అధికారులు గంజాయి బానిసై దాడులకు దిగేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు.

## జమాతే ఇస్లామే హింద్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్ల పంపిణీ



ప్రజాపక్షం/బూర్గంపాడు: సారపాక పట్టణంలోని సాజిదా మజీద్‌లె జామాతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ఈద్ కిట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు జమాతే ఇస్లామిక్ హింద్ వక్తలు మాట్లాడుతూ ఇస్లాం ఐదు మూలస్తంభాలలో నాలగవది, జకాత్ అనగా శుద్ధి తన ఆదాయాన్ని శుద్ధి చేసుకోవడం అనగా తన ఆదాయంలో కొంత భాగాన్ని అవసరమున్న వారికి పంపి లేదా సహాయం చేసి తన సంపదను ధార్మికం చేసుకోవడం, ప్రతి ముస్లిం తన సంవత్సరిక ఆదాయం, ధనములో 2.5 శాతం అల్లాహ్ మార్గంలో అవసరమున్న వారికి లేదా పేదవారికి సహాయం చేయాలని, ఈ ధార్మిక విధానాన్ని జకాత్ అంటారు. ఈ జకాత్‌ను రంజాన్ మాసంలో లెక్కగట్టి చెల్లిస్తారని వివరించారు. తనకున్న దానిలో కొంత మొత్తాన్ని జకాత్ రూపంలో ఐటిసి ముస్లిం ఎంప్లాయిస్ సోదరులు మరి కొంత మంది ముస్లిం సోదరులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టి నిరుపేదలు కూడా పండగ ఘనంగా జరుపుకోవాలని పంపిణీ చేయడం గొప్ప విషయమని వక్తలు కొనియాడారు. జామతే ఇస్లామిక్ హిందూ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హిందూ సారపాక పట్టణ కమిటీ అధ్యక్షులు ఇషాక్, ప్రధాన కార్యదర్శి జహీర్ పాషా, సభ్యులు షేక్ అబ్దుల్ సలీం, భాషరత్, నాగూర్ వలి సైదుద్దీన్, సిలార్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## పనులు త్వరగా పూర్తి చేయాలి



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండల కేంద్రంలోని మంజూరైన సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను ప్రారంభించిన చిన్న చిన్న వ్యాపారస్తుల షాపులను 45 అడుగుల వరకు జేసిపితో తొలగించి సంబంధిత గుత్తేదారు పనులను 20 రోజుల నుంచి ఆపివేశారు. షాపుల ముందు జేసిపితో సైడ్ కాలువలు తవ్వి వదలడం వలన హోటల్స్‌కు షాపులకు కష్టమర్స్ రావడం ఇబ్బందిగా ఉందని, వృద్ధులు, పిల్లలు తాత్కాలికంగా తవ్విన సైడ్ కాలువలలో నుంచి వెళ్ళడం ప్రమాదాలకు దారి తీస్తుందని, అదీ కాక వచ్చే వర్షాకాలం నాటికి పనులు పూర్తి కాకపోతే తవ్విన గుంటలలో వర్షపు నీరు నిలిచి అంటు వ్యాధులు ప్రభలే ప్రమాదం పొంచి ఉందని కనుక ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ చొరవ తీసుకుని గుత్తేదారులతో పనులు త్వరగా పూర్తి చేయించాలని మండల తెలుగుదేశం పార్టీ తరపున కోరారు. అదే విధంగా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించాలని కోరారు. ఈ పనులు ఇలానే జాప్యం జరిగితే ప్రజలందరికీ ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని కనుక రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీమండల అధ్యక్షులు తేళ్ల చెన్నయ్య, మండల కార్యదర్శి చెల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చింతగుర్తిలో పర్యటించిన ఎంపిలు నామ, వద్దిరాజు



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఎంపి వద్దిరాజు రవిచంద్ర, బిఆర్‌ఎస్ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామ నాగేశ్వరరావు చింతగుర్తి గ్రామంలో పర్యటించారు. ఆదివారం చింతగుర్తి గ్రామంలో జరిగిన ఉప్పలమ్మతల్లి వేడుకకు ఎంపిలు వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వరరావు లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులు, బిఆర్‌ఎస్ నాయకులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెంటెం రామారావు, మాజీ ఉప సర్పంచ్ కె. వెంకటేశ్వర్లు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వీరునాయక్, తాళ్లూరి జీవన్‌కుమార్, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, ప్రశాంత్, సూదగాని సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శేషుకుమారికి నివాళులర్పించిన తుమ్మల



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రముఖ ఛార్టెడ్ అకౌంట్ మంద కృష్ణ మాతృమూర్తి పోట్లూరి శేషుకుమారి మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలో జరిగిన శేషుకుమారి దశ దిన కర్మలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన



ప్రజాపక్షం/నేలకొండపల్లి : రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం మండలం లోని వివిధ గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. మండలం లోని మోటాపురం గ్రామస్తులు కలిసి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. బోదులబండ లోని నూతన గృహ ప్రవేశం సందర్భంగా పాల్గొన్నారు. నేలకొండపల్లి లోని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజిని నివాసంలో ఉప్పలమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన సోదరుడు జెర్రిపోతుల నాగ మురళీ కృష్ణ నూతన వధువరులను ఆశీర్వదించారు. ఇటవల అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించారు. గువ్వలగూడెం లో ఇటీవల వివాహమైన నూతన వధువరులను ఆశీర్వదించారు. పలు గ్రామాలలో ఆప్యాయంగా పలువురు ను పలకరించారు. శ్రీనన్న నాయకత్వం వర్ధిల్లాలి అనే నినాదాలతో హోరేత్తించారు. ఆయా గ్రామాలలో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, మేకల వెంకటేశ్వర్లు, వడ్డె జగన్, కొడాలి గోవిందరావు, కడియాల నరేష్, లక్కం ఏడుకొండలు, బచ్చలకూరి నాగరాజు, మైశా శంకర్, బోయిన వేణు, వంగవీటి నాగేశ్వర రావు, కట్టికోల సుధాకర్, బొల్లినేని వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరం విజయవంతం







ప్రజాపక్షం/వైరా: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం స్థానిక కామిశెట్టి కళ్యాణ మండపం నందు రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మధు విద్యాలయం విద్యార్థిని పాపగంటి అక్షర రిబ్బన్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. మహిళలు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడం విశేషం. ఒక మహిళతో సహా మొత్తం 30 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. ఎండాకాలం తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా ఇబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్తదానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, జీవి.రామన్, మాదినేని నాగరాణి, కంచర్ల వీణాకుమారి, పులి కృష్ణార్జున్‌రావు, ఆదూరి ప్రేమ్‌కుమార్, సూతకాని ప్రేమ్‌చంద్, పాపగంటి శృతి, పాపగంటి వెంకటేష్, ముగ్గు సందీప్, ఈలప్రోలు ప్రశాంత్, దొబ్బల సురేష్, సురభి వాసు, దేవరకొండ రఘురామ్, కమల్, అయ్యప్ప మాగంటి సునీల్, వేల్పుల మారుతురావు, శివకోటి, విశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు న్యూలిటిల్ ఫ్లవర్ 9వ వార్షికోత్సవం

ప్రజాపక్షం/వైరా: వైరాలోని లయన్స్ విద్యానగర్‌లో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాల 9వ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ పోతినేని భూమేశ్వరరావు తెలిపారు. వైరాలోని న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రజాకవి గొడిసల జయరాజు, గౌరవ అతిథిగా ఫెమా కన్వీనర్ ముప్పా శ్రీనిఆవసరావు, ప్రత్యేక అతిథిగా ఖమ్మం జిల్లా మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత హాజరవుతున్నారని చెప్పారు. సోమవారం సాయంత్రం 5గంటలకు వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమవుతాయని చెప్పారు. అతిథుల ప్రసంగాలు తర్వాత విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు తల్లిదండ్రులు,శ్రేయోభిలాషులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సామినేని నర్సింహారావు పాల్గొన్నారు.




# సాహిత్యం బతికే ఉంటుంది..

**- ఉపాధ్యాయుడు కొంపెల్లి రామయ్య రచించిన నాగమనం పుస్తకం ఆవిష్కరణ**

ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ : సమాజహితం కోరే సాహిత్యం ఎల్లవేళలా బ్రతికే ఉంటుందని ప్రముఖ కవి ముప్పా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలంలోని పల్లెగూడెం వద్ద గల సీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో నా గమనం పుస్తకాన్ని శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాదిని సంబరాలలో భాగంగా ఆవిష్కరించారు. దీనిని కవి,రచయిత, విశ్లేషకుడు మన్నెగూడెం ఉన్నతపాఠశాల ఉపాధ్యాయుడు కొంపెల్లి రామయ్య రచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అన్యాయాలు,అక్రమాలు,దోపిడి వ్యవస్థను విమర్శిస్తూ పుస్తకాన్ని రాయడం అభినందనీయం అన్నారు. నా గమనం పుస్తకంలో సమాజంలో మానసికంగా ఆందోళన చెందుతున్న వ్యక్తుకు ధైర్యం ఇచ్చే విధంగా, నైతిక విలువలు పాటిస్తూ జీవించే విధంగా ఉంటుందన్నారు. అనంతరం పుస్తకాన్ని రాసిన ఉపాధ్యాయుడు కొంపెల్లి రామయ్యను పలువురు కవులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు రామడుగు నరసింహాచార్యులు, లెనిన్ శ్రీనివాస్, బుక్క సత్యనారాయణ, ఎం.శేషగిరిరావు,



నామవరపు కాంతేశ్వరరావు, ఉరిమళ్ల సునందర, కే.నర్సయ్య, రాచమల్లు, ఉపేందర్, అంగోతు జయవాసు, ఎం.డి జహీరుద్దీన్, గాజుల భారతిశ్రీనివాస్, యడవల్లి శైలజ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్‌లను పరిశీలించిన కలెక్టర్





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్‌లను, వాటర్ లెవల్‌ను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ పరిశీలించారు. ఆదివారం కలెక్టర్ విపి గౌతమ్ దానవాయిగూడెంలో గల ఫిల్టర్ బెడ్‌లను, వాటర్ లెవల్‌ను పరిశీలించారు. అధికారులకు, ఇంజనీర్లకు తగు సూచనలు చేశారు. వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాగర్ జలాలతో దానవాయిగూడెం ఫిల్టర్ బెడ్‌ను తాగునీటి అవసరాల కోసం నింపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ నర్సింహారావు, ఈఈ మంగళపూడి వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మిషన్ భగీరథ ఈఈ వాణిశ్రీ, అర్బన్ తహసీల్దార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు ఆశీర్వాదం



ప్రజాపక్షం/కారేపల్లి: మండల పరిధిలోని సూర్యతండా గ్రామానికి చెందిన చాందావత్ ఉమామహేశ్వరరావు, వీరమ్మ వివాహ వేడుకకు ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ గుగులోతు శోభన్‌నాయక్ ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శోభన్‌నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు అద్దగోడ ఐలయ్య, అజ్మీర వీరన్న, బోడా సెట్ రామ్, భూక్యా లక్ష్మణ్, వాంకుడోతు కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల బాధలు వర్ణాతీతం



ప్రజాపక్షం/కారేపల్లి: సర్కారు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకులు బాధలు కొన్ని నెలల నుంచి వర్ణాతీతంగా మారాయి. మెనూ ప్రకారం వంటకాలు తప్పనిసరి కావడంతో కిరాణ, కూరగాయల దుకాణాల్లో వేల రూపాయల్లో అప్పులు తెచ్చి మరీ తిప్పలు పడుతున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలకు జనవరి, ఫిబ్రవరి, మార్చి హైస్కూళ్ళకు 2023 అక్టోబర్, నవంబర్, డిసెంబర్, 2024 జనవరి, ఫిబ్రవరి, మార్చి వరకు భోజన బిల్లులు రావాల్సి ఉంది. బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు.